నగర ప్రజాసమస్యలపై జీవీఎంసీ కమిషనర్‌కు టీడీపీ కార్పొరేటర్లు వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నగర ప్రజల సమస్యలపై జీవిఎంసి కమిషనర్ సాయి కాంత్ వర్మను శనివారం సాయంత్రం టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో టిడిపి కార్పొరేటర్లు కలిసి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా నగర చివారు ప్రాంతాలలో వేసవిలో త్రాగు నీటి కష్టాలు, విద్యుత్ దీపాల నిర్వహణ లేక ప్రజలు చాలా పడుతున్నారని అధికారుల నిర్లక్ష్యం కారణంగా శివారు ప్రాంతాల్లో తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని తెలియ జేశారు. జి.వి.యం.సి వార్డులలో ఈ ఏడాది సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా బోర్లు వేయకపోవడం వలన మంచి నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని, తక్షణమే అన్ని వార్డులలో వాటర్ బోర్లు వెయ్యలని కోరారు. ముఖ్యంగా టీడీపీ కార్పోరేటర్ల ఉన్న వార్డులలో ఎటు వంటి వర్క్లు జరు గడం లేదని, వైసీపీ కార్పోరేటర్ల ఉన్న చోట మాత్రం పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారని ఈ వివక్షను మాను కోవాలని విజ్ఞప్తి చేశారు. కార్పోరేటర్ల గా ఎన్నిక అయిన దగ్గర నుండి జి.వి.యం.సి పరిధిలో ఉన్న విద్యుత్ దీపాల నిర్వహణ అధ్వానం గా ఉన్నవి, క్రొత్త విద్యుత్ దీపాల అమర్చడం జరగలేదన్నారు. జి-20 పనుల లో జరిగిన అవినీతిపై గత కమీషనర్ దృష్టి కి, కౌన్సిల్ లో కుడా ఈ విషయం చర్చించా మన్నారు. దీని పై ఎటు వంటి చర్యలు చేపట్టకపోవడం విచార కరమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పిల్ల మంగమ్మ, గొలగాని వీరారావు,శరగడం రాజశేఖర్, గల్లా చిన్న, వల్ల శ్రీనివాసరావు, పులి లక్ష్మీ బాయి, దాడి రమేష్, బొమ్మిడి రమణ, బల్ల శ్రీనివాస రావు, పీవీ నరసింహం, టిడిపి సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, గొల్ల గాని పోలారావు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, సేనాపతి శంకర్రావు, ముక్కా కిషోర్, మద్దిల రాజశేఖర్, టిడిపి రాజు పాల్గొన్నారు.

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా విద్యకు అధిక ప్రాధాన్యత

'జగనన్న ఆణిముత్యాల సభలో ఉపముఖ్యమంత్రి బూడి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : విద్యార్థులకు మేనమామగా బాధ్యత తీసుకొని అత్యుత్తమ విద్యను అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి వంటి ముఖ్యమంత్రి దేశంలో మరే రాష్ట్రంలోనూ లేరని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల పథకం కింద విద్యార్థులకు అవార్డులు, నగదు బహుమతుల ప్రధాన కార్యక్రమ%శీ% పట్టణంలోని జీవీఎంసీ హైస్కూల్ (పెద్ద హైస్కూల్)లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బూడి మాట్లాడుతూ .రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను 15 వేల కోట్ల రూపాయల ఖర్చుతో నాడు నేడు పథకం కింద తీర్చిదిద్దారని చెప్పారు. విద్యార్థులకు అమ్మ ఒడి పథకాన్ని నిరంతరాయంగా అందజేస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, విద్యా ర్థులకు అందించే మధ్యాహ్న భోజనం కూడా నాణ్యమైనదిగా ఉండా లన్న ఆలోచనతో ఆయనే సొంతంగా మెనూ రూపొందించారని చెప్పారు. వచ్చే సంవత్సరం కూడాపదో తరగతి ఇంటర్మీడియట్లో కూడా విద్యార్థులు ఇంత కన్నా మంచి మార్కులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ .విద్యావ్యవస్థలో జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నందుకు విద్యార్థులు తల్లిదండ్రులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు. అనకాపల్లి ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ. విద్యార్థులు ఎంతవరకు చదువుకోవాలనుకుంటే అంతవరకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి శుభాష్ పటాన్ శెట్టి, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బిశెట్టి వరాహ సత్యవతి, కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్, ఎంపీపీ గొర్లె సూరిబాబు, మళ్ళ బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు మంత్రి అమర్నాథ్, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎంపీ సత్యవతమ్మ అవార్డులు నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను కూడా ఈ సందర్భంగా సన్మానించారు. ఇలా ఉండగా ఇదే ప్రాంగణంలో వికలాంగులకు మోటర్ రైజెడ్ త్రీ వీలర్ స్కూటర్లను మంత్రులు అమర్నాథ్, ముత్యాల నాయుడు ఎంపీ సత్యవతి పంపిణీ చేశారు.

150 మంది రక్తదానం

విశాలాంధ్ర - మల్కాపురం : హిందూస్తాన్ షిప్ యార్డ్ ప్రధాన వైద్య అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ గల ఫ్యామిలీ క్లినిక్ లో శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు రక్తదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా షిప్ యార్డ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ ఖత్రి మరియు డైరెక్టర్ జె పి గుప్తా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రక్త దానం వలన చాలా మంది ప్రాణాలను కాపాడవచ్చునని తెలియజేసారు.రెడ్ క్రాస్ సొసైటీ పర్యవేక్షణ లో సుమారు 150 మంది కి పైగా షిప్ యార్డ్ ఉద్యోగులు ఈ కార్యక్రమం లో పాల్గొని రక్తదానం చేసారు. ఈ కార్యక్రమం లో షిప్ యార్డ్ ఉన్నతధికారులు, యూనియన్ నాయకులు, స్కౌట్ సభ్యులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడమే ముఖ్యమంత్రి ధ్యేయం

విశాలాంధ్ర - యలమంచిలి : మున్సిపాలిటీలో పెదపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో శనివారం నాడు పాఠశాల కమిటీ చైర్మన్ బొద్దపు లోవరోజు, మాజీ ఎంపీపీ,వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర,వైసీపీ సీనియర్ నాయకులు దాసరి కుమార్‌ల చేతుల మీదగా ప్రభుత్వం అందించిన జగనన్న విద్యా కానుకలను విద్యా ర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వారు మాట్లా దుతూ ప్రభుత్వము సరఫరా చేసినటువంటి పాఠ్యపుస్తకాలు, బ్యాగు, బూట్లు ఇతర వస్తువులను నాణ్యతగా వాడుకొని బాగా చదువుకోవాలని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాన్ని నెరవేర్చడానికి ప్రతి విద్యార్థి, విద్యార్థులు పట్టుదలతో చదువుతూ మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని తమ తల్లి దండ్రులకు, సమాజానికి ఒక మంచి పేరు తీసుకువచ్చే విధంగా వారిని తీర్చి దిద్దడానికి, భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి ఎదగడానికి పాఠశాల ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డి.అచ్యుతరావు, కోడిగుడ్డు రమణబాబు, ప్రకాష్, శ్రీను పాల్గొన్నారు.

శ్రీరమ్యకు మంత్రులు చేతుల మీదుగా సన్మానం

విశాలాంధ్ర - పాయకరావుపేట : 10వ తరగతిలో 588/600 మార్కులు సాధించి జిల్లాలో 3వ స్థానం సాధించిన మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన అదే గ్రామానికి చెందిన గట్టెం శ్రీరమ్యకు ఘన సన్మానం లభించింది. అనకాపల్లిలో జరిగిన ఆణిముత్యాలు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ ఎంపీ సత్యవతి, కలెక్టర్ పఠాన్ రవిసుభాష్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈసందర్భంగా హెచ్ఎం రామారావును మంత్రులు అభినందించారు.

విద్యుత్ కోతలు నివారించాలని సిఐటియు డిమాండ్

విశాలాంధ్ర - పరవాద : మండలంలో అనధికార విద్యుత్ కోతలు నివారించాలని కోరుతూ శనివారం పరవాడ విద్యుత్ కార్యాలయం ఎదుట సీఐటీయు ఆధ్వర్యంలో ఆంధోళన చేసారు. ఈ సంధర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ వేలా పాలాలేని విద్యుత్తు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరో వైపు కార్మికులు, చిరు వ్యాపారులు, మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఇబ్బందిగా మారడంతో పాటు ఎండల తీవ్రతతో సర్వత్రా ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో వృద్ధులు, చిన్నారులు కంటిమీద కునుకు లేక అనారోగ్యం భారిన పడు తున్నారన్నారు. కోతలను నివారించి, ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కె.హేమంత్, బి.రమేష్, పి.అప్పారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : ఈనెల 23 నుండి జూలై 23 వరకు జరుగు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ సచివాలయ పరిధిలో సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు , గృహసారథులు ఇంటింటికి వెళ్లి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్నది తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల విషయాల్లో గాని మరణ ధృవపత్రం, ఆదాయ, వివాహ పత్రాల విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండలంలో ఎంపీడీవో ఒక బృందం గాను , తాసిల్దార్ మరో బృందం గాను ఏ సచివాలయ పరిధిలో ఏ తేదీన పర్యటిస్తారో ముందే సమాచారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పూర్తి చేయవలసి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే శచిదేవి, తాసిల్దార్ రమేష్ బాబు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వరుణ యాగం చేయండి స్వాములు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి వారిని శ్రీ భవాని పీఠాధిపతి కమలానంద భారతి స్వామీజీ, భీమిలి ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు తదతరులు దర్శించుకున్నారు. ఇంచార్జ్ ఈఓ భ్రమరాంబ పూలమాల ఇచ్చి ఘన స్వాగతం పలికారు. వీరు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిదప అధికారులు వేద పండితులచే ఆశీర్వవచనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం స్వామీజీ మాట్లాడుతూ హిందూ మతాన్ని కాపాడు కోవాలి అంటే ముందుగా తల్లిదండ్రులు పిల్లలకు సమాజం పట్ల బాధ్యత, అవగాహన నేర్పించాలి అన్నారు. పిదప అవంతి మాట్లాడుతూ ప్రజలు, రైతులు ఎండ వేడిమికి తట్టుకోలేక పోతున్నారు అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా, సస్య శ్యామలంగా ఉండాలనే ఉద్దేశంతో అర్చక స్వాములకు వరుణ యాగం చేసి, వరద పాయసం పోయాలని కోరారు.

గిరిప్రదక్షిణ ఏర్పాట్లపై ఈఓ సమావేశం

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి గిరిప్రదక్షిణ పై ఇంచార్జ్ ఈఓ డి. భ్రమరాంబ ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు, దాతలు, అధికారులు, సిబ్బందితో సమావేశం జరిగింది. వచ్చే నెల (జూలై) 2వ తేదీన స్వామివారి గిరిపున్నమి లేదా గిరిప్రదక్షిణ జరుగనుంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, భక్తులకు చేయవలసిన సౌకర్యాలు, ట్రాఫిక్, విద్యుత్, మంచినీరు, వైద్య సదపాయాలు, తదితర అంశాలపై సమావేశం జరిగింది. ఉచిత బస్సు సౌకర్యము ఆర్టీసీ బస్సుల గురించి టాయిలెట్స్ ఏర్పాట్లు విషయమై పర్యవేక్షణ స్వామి వారి తొలి పాంచాల వద్ద క్యూ లైన్ ఏర్పాటు మాధవధార వద్ద బందోబస్తు ఏర్పాటు డ్రోన్. కెమెరా ఏర్పాటు విషయమై ఈఓ తో చర్చించి పలు అంశాలపై నిర్ణయాలు తీసు కున్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సుజాత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, రాంబాబు సహాయ కార్య నిర్వహణ అధికారులు రమణమూర్తి, నరసింహ రాజు ఇంజనీరింగ్ విభాగప అధికారులు డిఈ నాగేశ్వరరావు ఏఈ హరి పర్యవేక్షకులు పాలూరి నరసింహారావు త్రిమూర్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు సమ్మె నోటీస్

విశాలాంధ్ర - భీమిలి : జివిఎంసి భీమిలి జోన్ల కమిషనర్‌కి పారిశుద్ధ్య కార్మికులు సమ్మె నోటీస్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను జి ఎం సి యాజమాన్యం మినిట్స్ లో అమలచేయిని కారణంగా 19వ తేదీ నుండి నెరవేదక సమ్మెలోకి వెళుతున్నామని అందుకు తమ మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం జీవీఎంసీ 2008 ప్రకారం కార్మికులు వృత్తి రీత్యా అనారోగ్యం పాలై చనిపోయిన లేదా రిటైర్ అయిన సిక్ అయినా వారసత్వం పోస్టులు ఇవ్వడం జరుగుతున్నది కానీ నేటికీ గత రెండు సంవత్సర ములుగా పేరుకుపోయిన డెత్ సిక్ దీర్ఘకాలిక అనారోగ్య కార్మికుల బిడ్డలకు 482 పోస్టులను స్క్రూట్నీ ని అయినా సరే వారి బిడ్డలను తీసుకోకుండా 300 మందిని టెంపరరీ పేరుతో తీసుకోవ టాన్ని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. జీవో ఎంఎల్ నెంబర్ 136 ప్రకారం భవిష్యత్తులో కాంట్రాక్టర్లు ఉండరని దోపిడీ ఉండదని ఆప్కాస్ తెచ్చిన ప్రభుత్వం క్లాప్ వాహనాలకు కాంట్రాక్టు ఇవ్వడం కి విరుద్ధం కాదా ఎమ్మెస్ ఎఫ్ కార్మికులకు 18500 చెల్లిస్తూ అదే తరహాలో పనిచేస్తున్న క్లాప్ వాహన డ్రైవర్లకు 12,500 కాంట్రాక్టు చెల్లించడాన్ని తప్పుబడుతూ జాయింట్ లేబర్ కమిషనర్ గారు వివక్షత చూపకుండా డ్రైవర్లకు 18500 చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చిన కాంట్రాక్టు అమలు చేయలేదు చేయాలని అడగటం నేరమా చెత్త తరలించే వాహన డ్రైవర్లు మలేరియా కార్మికులు యుజిడి కార్మికులు వెటర్నరీ కార్మికులు హెల్త్ అలవెన్సులు డిఎంఏ గారి ఆదేశాల ప్రకారం చెల్లించాలని మిగిలిన సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - గాజువాక సిటీ : జనవిజ్ఞాన వేదిక (జె.వి.వి.) రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ మేరకు జె.వి.వి. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సుందరయ్య కాలనీ రవీంద్ర ఇండియన్ పబ్లిక్ స్కూలు లో జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిది జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి ధర్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సెంటిక్ టెంపర్ మెంట్ పెంపుదళలో , ప్రశ్నించే తత్వం అలవర్చడం పై కె.వి.వి. కృషిచేస్తుందన్నారు. శాస్త్రీయ బావజాలం విస్తృతంగా ప్రచారం చేసేందుకు విద్యావంతులు సభ్యులు గా చేరాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు డాఎం యం. రమేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సిలబస్ లో డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని కేంద్ర ప్రభుత్వం తొలగించడం వలన విద్యార్థుల జ్ఞానాన్ని మొద్దు బారించాలని ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయా? అని ప్రశ్నించారు. నూత న విద్యావిధానం-2020 చాలా నష్టదాయక మన్నారు. యస్.వి.కె. పరసురాం అధ్యక్షత వహించిన ఈ కార్యకక్రమం లో గాజువాక జె.వి.వి. నాయకులు యల్ క్రిష్టా రావు, యం. సింహాచలం, ఉపాధ్యాయులు రవీంద్రనాధ్, కిరణ్మయి, హైమావతి, లలితా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులచే సభ్యత్వ నమోదు చేయించారు.

భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి : శెట్టి రాజు

విశాలాంధ్ర - అనంతగిరి : నియోజకవర్గ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడు నియోజకవర్గ ప్రధాన కూడలి వద్ద బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పూరందేశ్వరి, అరుకు పార్లమెంట్ కన్వీనర్ కొత్తపల్లి గీత నేతృత్వంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రాంజీ రాజారావు, అరుకు నియోజకవర్గ కో కన్వీనర్ శెట్టి రాజు పాత్రికేయులకు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అరకులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బహిరంగ సభ పిలుపు మేరకు ప్రధాని నరేంద్రమోడీ పాలన విజయాలు 9 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విదానాలను భారీ భహిరంగ సభ ద్వారా ప్రజలకు నేరుగా తెలియజేసేందుకు జాతీయ ప్రధాన కార్యదర్శి అలాగే పార్లమెంట్ కన్వీనర్లు పిలుపునిస్తున్న సందర్భంగా అభిమానులు, మేధావులు, యువకులు, మహిళామణులు, బూత్ స్థాయినుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యువమోర్చా ప్రధాన కార్యదర్శి సమరెడ్డి రామస్వామి, పొంగి నాగేశ్వరరావు, వంతల అప్పన్న, సిరగం రామకృష్ణ, సిరగం రాంప్రసాద్, అద్దాల సోమరాజు పలువురు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు ఇవ్వాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - విశాఖ : ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ప్రతినిధులు విశాఖ జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ సత్యనారాయణకి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు. నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వమే పుస్తకాలు ఇవ్వాలని కోరారు. వేలకు వేలు పేద, బడుగు, బలహీన వర్గాలు చెందిన విద్యార్థులు పుస్తకాలను కొనుగోలు చేయాలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులను పుస్తకాలు కొనుగోలు చేసుకోమని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని తెలిపారు. గత సంవత్సరం టీటీడీ ఆధ్వర్యంలో పుస్తక ప్రసాదం అనే పథకం ద్వారా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా చెప్పిందని తెలిపారు. టిటిడి స్పందించకపోవడంతో ఆ భారాన్ని విద్యార్థుల మీదే వేయదాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఇరవై సంవత్సరాలుగా ఇంటర్ విద్యా మండలిలో ఫీజుల రూపంలో జమ అయిన 200 కోట్ల రూపాయిలను నాడు - నేడు పథకంలోకి మళ్లించి, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వలేని దుస్థితికి ప్రభుత్వం వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఇంటర్ విద్యా మండలికి తగిన నిధులు కేటాయించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు లేనిఎడల విద్యార్థులతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శేఖర్, సింహాచలం, సిద్ధు, కిరణ్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ కన్నా



విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 93 వ వార్డు భరత్ నగర్, జంక్షన్, లాయర్ సూర్యనారాయణ ఇంటి నుండి సాయి మాధవ్ నగర్ సాయిబాబా గుడి మీదుగా వినాయకుడి గుడి వరకు వార్డు అభివృద్ధి నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన బీ.టీ. రోడ్డు(తారు రోడ్డు) పనులను స్థానిక కార్పొరేటర్ రాపర్తి కన్నా శనివారం ఉదయం పరిశీలించారు. అక్కడ ప్రజలతో మాట్లాడి రోడ్డు నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటిలో ముఖ్యమైన పనులకు ప్రాధాన్యతపరంగా వార్డు అభివృద్ధి నిధులు ఖర్చు చేస్తున్నట్లు కన్నా వెల్లడించారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు కష్టించి పని చేయాలని కార్యకర్తలకు జిల్లా పార్టీ అధ్యక్షులు వల్లా శ్రీనివాసరావు. పిలుపునిచ్చారు గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 87వ వార్డు బూత్ కమిటీ సమావేశం ఈ సమావేశం గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీను ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) మాట్లాడారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు రాజనరాజు, జిల్లా కార్యదర్శులు వర్రే రాంబాబు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, మూర్తి, సీనియర్ నాయకులు శిరసవల్లి బాబురావు,ప్రగడ దానయ్య ,గెద్దాడ రాంబాబు,జీవీ రమణ రావు, శ్రీరామ్ మూర్తి,పోతల కృష్ణ, కదుపుట్ల శ్రీను,పెంటయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం మానుకోవాలి

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చెట్లు కొట్టివేతపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిం దంటూ ఈ నెల 15వ తేదీన కొన్ని పత్రికల (విశాలాంధ్ర కాదు) లో వచ్చిన కథనాలు పూర్తిగా అవాస్తవం, సత్యదూరం అని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ స్పష్టం చేశారు. న్యాయ స్థానాలలో జరిగిన వాదనలను, గౌరవ న్యాయ మూర్తి అనని మాటలను అన్నట్టుగా వక్రీకరిస్తూ అసత్య కథనాలను పత్రికలలో ప్రచురించడాన్ని ఆయన ఖండించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గతంలో ఎప్పుడూ ఎటువంటి చెట్లను కొట్టడం, తొలగించడం వంటివి చేయలేదన్నారు. విద్యార్థుల హాస్టల్స్ పక్కనే ఉన్న చెత్త, చెదారం, హానికారక మొక్కలు (ఎలర్జీ) కలిగించే తుప్పలు వంటివి మాత్రమే తొలగించడం జరిగిందనీ, వీటిని వృక్షశాస్త్ర నిపుణులు, పరిశోధకులు గతంలోనే గుర్తించి తొలగించాలని సూచించారన్నారు. ఇదే ప్రాంతంలో సహజసిద్ధమై నీటి ప్రవాహాలు ఉన్నాయని చెప్పడంలో వాస్తవం లేదన్నారు. ఇక్కడ ఎటువంటి సహజ సిద్ధమైన నీటి ప్రవాహ కాలువలు లేవనీ, కేవలం హాస్టల్స్ నుంచి వచ్చే మురుగు, వ్యర్థ జలాలు ఒక గుంతలో పేరుకుపోయి ఉండేవనీ, దీనిని పూడ్చాలని, హాస్టల్స్ కి సరైన పారిశుధ్య వ్యవస్థ(డ్రైనేజీ)ను ఏర్పాటు చేసుకోవాలని గతంలో జీవీఎంసీ సైతం సూచించిందన్నారు. ఈ మురుగు నీటి కుంట ఫలితంగా విద్యార్థులకు తరచూ జ్వరాలు వస్తున్నాయని ఏయూ వైద్య అధికారులకు సైతం గతంలో లేఖ రాసారనీ చెప్పారు. హుద్ హుద్ సమయంలో కూలిన వృక్షాలను తొలగించడానికి అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకోవడం, అవసరమైన రుసుమును సైతం చెల్లించమన్నారు. గతంలో కూలిన పలు వృక్షాలను ఎంతో జాగ్రత్తగా అక్కడ నుంచి తరలించి, మరొక ప్రాంతంలో సురక్షితంగా నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు సైతం ఏయూ చేపట్టిందనీ, నేడు ఈ వృక్షాలు పూర్తిగా చిగురించి పునరుజ్జీవనం పొందడం జరిగిందన్నారు. ఏయూ పై హైకోర్టు న్యాయ మూర్తులు ఆగ్రహం వ్యక్తం చేసారని, చెట్లు కొట్టివేతను తీవ్రంగా పరిగణించారని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్టను భంగపరచే విధంగా వార్తలు ప్రచురించడం. విశ్వవిద్యాలయ వర్గాలను ఆవేదనకు గురి చేసాయన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి కథనాలు రాయాలని, అసత్య అసంబద్ధమైన కథనాలు ప్రచురిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు.

విశాఖ గ్యాంగ్ స్టర్లకు అడ్డాగా మారనుందా...?

విశాలాంధ్ర - తగరపువలస : ప్రశాంత నగరానికి, పరిశు భ్రమైన పట్టణానికి, మంచికి మానవత్వానికి ఆదర్శనీయమైన విశాఖపట్నం రౌడీయిజం, గ్యాంగస్టర్లకు అడ్డాగా మారనుందా అనే అనుమానం వ్యక్తమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. దేశంలో సుందరీకరణ పట ్టణాలలో విశాఖపట్నం ఒకటినీ అన్నారు. ఇక్కడ ప్రజలు చాలా సౌమ్యులని అన్నారు. ప్రశాంతతకు మారుపేరు ఈ విశాఖ నగరమని చెప్పారు. అలాంటి నగరం నేడు నేర చరిత్ర, అపహరణ, స్మగ్లింగ్, మత్తు పదార్థాల కేంద్రంగా మారి నగరం యొక్క పరువు తీస్తున్నారని అన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఇలాంటి దారుణాలు మరీ ఎక్కువయ్యాయని అన్నారు. సాక్షాత్ విశాఖ పార్లమెంట్ సభ్యుల యొక్క కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసి బెదిరించే స్థాయికి ప్రశాంత విశాఖను తీసుకొని వచ్చారంటే ఎంత దారుణమని అన్నారు. పార్లమెంట్ సభ్యుని యొక్క కుటుంబానికే దిక్కు లేకపోతే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రౌడీలు, గుండాలు పెచ్చురేగి పోతు న్నారని చెప్పారు. గంజాయి లాంటి అతి ప్రమాదకరమైన మత్తు పదార్థాలు విశాఖ కేంద్రంగా సప్లై అవుతుందని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు చెబుతున్నాయంటే ఎంతవరకు ఈ నగరం యొక్క పరువుతీస్తున్నారో అర్థం అవుతుందని అన్నారు.

జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రధానం

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలోని ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో నియోజవర్గ స్థాయి ఆనందపురం, పద్మనాభం, భీమిని పట్నం, మండలాల్లోని జగనన్న ఆణిముత్యాలు అవార్డుల పంపిణీ కార్యక్రమం భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవా ర్డులు,నగదు పురస్కారాలు ఇచ్చెందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని దీనినే స్టేట్ బ్రిలియన్స్ అవార్డ్స్‌గా పేరు పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు రాష్ట్రంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు అనంతరం యోజకవర్గం స్థాయి లో టాప్ మూడు ర్యాంకులు సాధించిన వారికి మొదటి బహుమతి గా 15,000 రూ, ద్వితీయ బహుమతి గా 10,000 రూ ,తృతీయ బహుమతి గా 5,000 రూ.గాను భీమిలి నియోజకవర్గంలో 4 మండలాలులో భీమిలి 63, ఆనందపురం 36, పద్మనాభం 27, చినగదిలి 24 మొత్తం కలిపి 150 మంది విద్యార్థులు ను శాలువాలతో సన్మానించి నగదు పురస్కారాలు తో పాటు సర్టిఫికెట్ లు అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా చేశారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ఎంపీడీవో అడవ లవరాజు, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల కేజియా, భాస్కరరావు, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బోట్ట ధనలక్ష్మి రామకృష్ణ, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, లోడగల రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, బంటుబిల్లి మణి శంకర్ నాయుడు, బి.అర్.బి నాయుడు, చందక సూరిబాబు, పాండ్రంకి అప్పారావు, ఎంపీటీసీ అప్పలస్వామి, రమాదేవి, యూత్ ప్రెసిడెంట్ చందక అప్పల స్వామి, కోరాడ ముసలి నాయుడు తదితరులున్నారు.

pnb Housing Finance Limited

కార్పొరేట్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001
ఫోన్ : 011-23357171, 23357172, 23705414
పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్డు, అలెన్ సొల్లి షోరూమ్ పైన, విశాఖపట్నం-530003

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి/లు కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నిబంధన 8(1) అనుగుణంగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించిపిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)కు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు/లు జారీచేయడమైనది. రుణగ్రహీత(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన-8 తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి, దిగువ వివరించిన ఆస్తిని కింద పేర్కొన్న తేదీలో దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని ఇందుమూలంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు నెరపరాదనియు మరియు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం మరియు దానిపై రుణఒప్పంద రేటు ప్రకారం వడ్డీకి గాను పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోబడి ఉండునని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోర డమైనది.

వ. నం.	లోన్ ఎకౌంట్ సంఖ్య(లు)	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత / హామీదారు(లు)/చట్టబద్ధ వారసుల పేరు	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బాకీ	స్వాధీనత తేదీ	తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు
1	HOU/VSKP/ 1217 /465956	పూనం శర్మ & ప్రదీప్ కుమార్ శర్మ	11/10/ 2022	రూ. 6,83,873.08/- (ఆరు లక్షల ఎనభైమూడు వేల ఎనిమిది వందల డెబ్బై మూడు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే)	13-06-2023	"ఈ కింద పేర్కొన్న కొలతలు, సరిహద్దుల పరిధిలో విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబ్-రిజిస్ట్రేషన్ అధికార పరిధి, విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం, బుడివలస గ్రామం, బాపిరాజు కొత్తవలస పంచాయితీ యొక్క సర్వే నం.58/12 కింద ఉన్న ఎల్.పి.నం.97/2017, తేదీ: 01-11-2017 ద్వారా వుడా ఆమోదం పొందిన "పేరమ్స్ ఆదిత్య లహరి" బ్లాక్ -సి లో ప్లాట్ నం.10 183.33 చదరపు గజాలు (లేదా) 153.287 చదరపు మీటర్ల విస్తీర్ణ కొలత గల ఖాళీ స్థలం మొత్తంగా. ప్లాట్ నం.10 యొక్క హద్దులు: తూర్పు: ప్లాట్ నం.9, దక్షిణం: ప్లాట్ నం.12 భాగం & 13 భాగం, పడమర: ప్లాట్ నం.11, ఉత్తరం: 50 అడుగుల లేఅవుట్ రోడ్డు. కొలతలు:- తూర్పు: 50 అడుగులు (లేదా) 15.24 మీటర్లు, దక్షిణం: 33 అడుగులు (లేదా) 10.05 మీటర్లు, పడమర: 50 అడుగులు (లేదా) 15.24 మీటర్లు ఉత్తరం: 33 అడుగులు (లేదా) 10.05 మీటర్ల విస్తీర్ణం 183.33 చదరపు గజాలు"

తేదీ : 19-08-2023, ప్రదేశము : విశాఖపట్నం
సం/-అధీకృత అధికారి, ఎం/ఎస్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - వీఆర్‌పురం : మండలంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా సున్నం వారి గూడెం ఆశ్రమపాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు అబ్బులు, ఎంఇఓ లక్ష్మీనారాయణ తో మాట్లాడారు. 200 మంది విద్యార్థులు ఉండవలసిన పాఠశాలలో కేవలం 11మంది విద్యార్థులు మాత్రమే ఉండటంతో ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్, ఒక డాక్టర్ గాని, ఒక ఇంజనీర్ గాని అవ్వాలంటే ప్రధమంగా పదవ తరగతి లో సాధించిన మార్కులే గ్రామానికి అన్నారు. అలాంటి పాఠశాలలో ఎంతమంది తక్కువ విద్యార్థులు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. పాఠశాల ప్రారంభించి వారం రోజులు గడుస్తున్న ఈరోజు వరకు విద్యార్థులు ఎందుకు హాజరు కాలేదని నిలదీశారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి కూడదని అన్నారు. డ్రాపౌట్ పిల్లలు ఏ పంచాయతీలో ఎక్కువమంది ఉన్నారో అడిగితెలుసుకున్నారు. ఇంకా పాఠశాలకు రాని విద్యార్థుల వివరాలు అడిగారు. ఎందుకు హాజరవ్వలేదో తెలుసుకున్నారు. ములకపల్లి పంచాయితీలోని గుల్లేటివాడ గ్రామం లో కొండరెడ్ల విద్యార్థులు ఉన్నారని హుటా హుటిన ఆ గ్రామం వెళ్లారు . అక్కడ విద్యార్థుల తల్లిదండ్రులుతో మాట్లాడి,ముగ్గురు విద్యార్థులను అప్పటికప్పిడు రెడీ చేసి ఆ పాఠశాల ఉపాధ్యాయులతో పంపించారు. రంపచోడవరం పిఓ సూరాజ్ గనోరె, తహసీల్దార్ శ్రీధర్,ఎంపిడిఓ రత్నకుమారి,యం యి ఓ లక్ష్మీనారాయణ, సున్నంవారిగూడెం ప్రధానోపాధ్యాయులు పెద్ద అబ్బులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన సేవ కార్యక్రమానికి రెండేళ్లు

- అందరి ఆకలి తీరుస్తున్న నిర్వాహకులు - లైన్స్ క్లబ్ సహకారంతో నిత్య అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా పద్మ నాభం మండలం రెడ్డిపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో గల ఐదు గ్రామాలలో ఉన్న నిరుపేద, సంతానం లేని వృద్ధులు, మంచాన పట్టి ఉన్న రోగులను 84 మందిని గుర్తించి ప్రతిరోజు విశాఖపట్నం లైన్స్ క్లబ్ వారి సౌజన్యంతో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించు చున్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం అనగా 18 జూన్ 2021న 30 మందితో ప్రారంభించిన ఈ కార్యక్రమం అంచలంచెలుగా అందరికీ అన్నదానం అందిస్తూ నేటికీ 84 మందికి ప్రతిరోజు ఆకలి తీర్చే స్థాయికి చేరుకుంది. ప్రతి రోజు ఉదయం 11:30 గంటలకు ప్రారంభించి మధ్యాహ్నం ఒంటిగంట అయ్యేసరికి అన్నం, సాంబార్, ఒక కూర, ఒక పచ్చడి, భోజనం ప్యాకెట్లను అందరికీ వారి ఇంటి వద్దకే తీసుకుని వెళ్లి అందజేయడం లబ్ధిదారులకు ఎంతో ఉపయుక్తంగా ఉందని ఆహార పట్ల అలా అందు కున్న నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నెల కి పింఛన్ రేషన్ ప్రభుత్వం వారు మంజూరు చేసినప్పటికీ వంటచేసి పిడికెడు అన్నం పెట్టే ఆధారం లేని వారికి ఈ సేవా కార్యక్రమం వారి ఆకలి తీర్చే విధానం పలువురి ప్రశంసలు అందుకుంటుంది. ఈ కార్యక్రమం ప్రొఫెసర్ ఎన్‌విఎన్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఎం.ప్రసాద్ రావు మేనేజింగ్ సారధ్యంలో నిర్వహింపబడుతుంది. కాగా ప్రొఫెసర్ ఎన్ వి ఎన్ దుర్గాప్రసాద్, ఎం ప్రసాద్ రావు, ఎన్‌వి రెడ్డి , సింహభాగం

ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మహారాజ పోషకులుగా వారి సహృదయ తను ఆవిష్కరిస్తున్నారు. స్థానికముగా ఉంటూ ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న రెడ్డిపల్లి జగదీష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో గల పేద వృద్ధులకు సేవ చేసుకునే అదృష్టం విశాఖపట్నం లైన్స్ క్లబ్ వారి ద్వారా లభించిందని ప్రతిరోజు వారికి భోజనం ప్యాకెట్లను అందిస్తూ వారి యొక్క కళ్ళల్లో ఆనందాన్ని తృప్తి చెందిన హృదయంతో వారు ఇచ్చే ఆశీర్వచనాలను స్వీకరిస్తుంటే జన్మ తరిస్తుందని, వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంత అభివృద్ధి చెందిన కాలంలో కూడా ఆకలితో అలమటించే దుస్థితిలో సాటి మానవులు ఉంటున్నారంటే అది ఎవరి హృదయాన్ని కదిలించక మానదు మరింతమంది అన్నార్తులకు ఆకలి తీర్చే అవకాశం భగవంతుడు కల్పించాలని అందుకు అనుగుణంగా నిధులు సమ కూరాలని జగదీష్ బాబు ఆకాంక్షించారు. ప్రాంతంలో ఇటువంటి బృహత్తర కార్య క్రమాన్ని నిర్వహించుచున్న విశాఖపట్నం లైన్స్ క్లబ్ వారికి ప్రత్యేకించి జగదీష్ బాబుకి సర్వదా కృతజ్ఞులము అని పలువురు గ్రామ పెద్దలు, ప్రజానీకం వారి యొక్క హర్షాన్ని వ్యక్తం చేశారు. లబ్ధిదారులలో ఒకరైన లబ్ధిదారులలో ఒకరైన దుంగ అప్పలరాజు మాట్లాడుతూ రెండు కాళ్లు లేని నన్ను బంధుమిత్రులు పట్టించుకోక పోయినా జగదీష్ బాబు ఆదరించి ఆకలి తీరుస్తున్నారని,, మాకు అన్నం పెట్టిన వారు కలకాలం చల్లగా ఉండాలని భావోద్వేగంతో చెప్పారు.

ప్రతిభావంతులకు ఘన సత్కారం

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 40 వార్డు పరిధిలో గల జీవీఎంసీ హైస్కూల్‌లో ప్రియతమ నేత, పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు 10వ తరగతిలో తొలి మూడు స్థానాల్లో మార్కులు సాధించినటువంటి ముగ్గురు విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పేరట వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా జీవీఎంసీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లిశ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో స్కూల్ టాపర్‌గా నిలిచిన లినవ్యశ్రీ, సుప్రియ, అనుషలి ఈ ముగ్గురిని మెడల్, సర్టిఫికెట్, సాల్వతో సత్కరించారు, అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఈరోజు మా పిల్లలు ఇంత ఘన విజయం సాధించారంటే మన జగనన్న తీసుకొచ్చిన విద్యా విధానమేనని కొనియాడారు, కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో 4 ఏళ్లుగా గౌరవ ముఖ్యమంత్రి లివైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిలి ప్రభుత్వం గొప్ప సంస్కరణలు దేశంలోనే ఆదర్శమని లిజగనన్న విద్యార్థులను ప్రపంచ దేశాల్లోనే పోటీపడేలా తీర్చి దిదు ్దతున్నారని ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ట్యాబ్ల్ పంపిణీ చేశారని అనేక సంక్షేమ పథకాలతో విద్యారంగాన్ని మన జగనన్న ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్నారని తెలుపుతూ, పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అలాగే ప్రతి విద్యార్థి లిమన జగనన్నలి ఆశయాలు నెర వేర్చాలని కోరారుఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వరపల మహేష్ సచివాలయం కన్వీనర్ మీసాల సత్య నారాయణ సచివాలయం ఎడ్యుకేషన్ సెక్రటరీ సోయిల్ విద్యార్థుల తల్లి దండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లిఅన్నం శ్రీనివాసరావులి గృహసారథి రవి కిషోర్ పాల్గొన్నారు.

చోద్యం సర్పంచ్‌ను పరామర్శించిన నర్సీపట్నం కౌన్సిలర్లు

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం చోద్యం సర్పంచ్ ఆదపరెడ్డి గోపాలకృష్ణ కుటుంబ కలను శనివారం అయ్యన్న యువసేన అధ్యక్షులు రాజేష్ మరియు పలువురు నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్లు పరామర్శించారు గోపాలకృష్ణ మాతృమూర్తి ఆధపరెడ్డి సత్యవతి అనారోగ్యంతో మృతి చెందారు మాతృ యోగంలో ఉన్న గోపాలకృష్ణను వారి కుటుంబ సభ్యులను వారంతా ఓదార్చారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం కౌన్సిలర్లు దనిమిరెడ్డి మధు పైల గోవిందు మాజీ ఎంపీటీసీ కే రవి వర్మ మాజీ సర్పంచ్ గెద్దం సత్యనారాయణ పరామర్శించారు.

విద్యుత్ సరఫరా నిలిపివేతపై వదంతులు నమ్మొద్దు

పర్యవేక్షక ఇంజనీర్ మహేంద్రనాథ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విద్యుత్ వినియోగదారులకు తరచూ తప్పుడు మెసేజ్ వస్తున్నాయని వాటిని నమ్మొద్దు అంటూ ఏపీ ఈపీడీసీఎల్ విశాఖపట్నం జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ ఎల్ మహేంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు. వదంతులు నమ్మి మోసపోవద్దని, బిల్లు చెల్లించకపోతే సాయంత్రం 5 గంటల తర్వాత విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అంటూ మెసేజ్ లు కొంతమంది సైబర్ నేరగాళ్లు చేస్తున్నారని, విద్యుత్ పంపిణీ సంస్థ అయిన ఏపీ ఈపీడీసీఎల్ ఎప్పుడు సాయంత్రం ఐదు గంటల తర్వాత విద్యుత్ సరఫరా నిలిపివేసే కార్యక్రమం చేపట్టదని స్పష్టం చేశారు. కొంతమంది లింకులు పంపిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని వాటిపై వినియోగదారులంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు ఎప్పుడు లింకు లేదని, బిల్లు చెల్లించే కేంద్రాల్లోనే బిల్లులు చెల్లించాలని, విద్యుత్ బిల్లు తీసిన తర్వాత 15 రోజులు గడువు ఉంటుందని, గడువు దాటిన మరో 15 రోజులు పాటు విద్యుత్ కనెక్షన్ తొలగించడం జరగదని తెలియజేశారు. విద్యుత్ బిల్లులు చెల్లించని వినియోగదారుల విద్యుత్తు సరఫరా నిలిపివేయడం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపే జరుగుతుందని, వీటిపై ముందుగానే తమ సిబ్బంది తెలియజేసి సరఫరా నిలిపివేస్తారని ఆయన తెలియజేశారు. తప్పుడు మెసేజ్లు తప్పుడు లింకులు వస్తే వాటిపై పోలీసులకు ఫిర్యాదులు చేయాలని వినియోగదారులకు ఎస్ఈ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - దేవీపట్నం : అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో వివిధ యాజమాన్యల కింద ఉన్న మండల పరిషత్జి,ల్లా పరిషత్, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 1నుంచి పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులకు ప్రభుత్వం 2023-24విద్యా సంవత్సరంకు గాను జగనన్న విద్యా కిట్స్ పేరుతో ఏకరూప దుస్తుల పంపిణీ చేపడుతుందని మండల అధ్యక్షులు కుంజం మురళీ అన్నారు. దేవీపట్నం మండలం ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఏక రూప దుస్తులను ఇతర మండల ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని అనేక కార్యక్రమాలు విద్యా వ్యవస్థలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ శీరసం సత్యవేణి, రంపచోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుల బాబ్జి, శీరసం పెద్దబ్బులు, ఇందుకూరుపేట సర్పంచ్ కారం కృష్ణ బాబు, ఇందుకూరు సర్పంచ్ కోసు లచ్చన్న దొర, ఎంపిటీసి గారపాటి మురళీ కృష్ణ, ఇతర వైసిపీ నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ బి.సి కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా కానుక కిట్లను వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు శనివారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేసారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే ఉద్దేశ్యంతోనే అమ్మఒడి, నాడు-నేడు, వసతి దీవెన,గోరు ముద్ద వంటి పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. నాయకులు రెడ్డి శ్రీనివాసరావు,పైల హరీష్ టీవి అప్పారావు, పాఠశాల ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నీట్ యూజీలో అన్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ప్రముఖ లెర్నింగ్ యాప్ అన్ అకాడమి విద్యార్థులు తాజాగా భారతదేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షగా పేరుపొందిన నిట్ యూజీ 2023లో సత్తా చాటారనీ ఆ సంస్థ ప్రతినిధులు చెప్పారు. దాదాపు 23,000 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు నీట్ యూజీ 2023కి అర్హత సాధించారన్నారు. ఇది అన్ అకాడమీ యొక్క అద్భుతమైన సమగ్రమైన లెర్నింగ్ కార్యక్రమాల ద్వారా సాధ్యమైందన్నారు. 6 మంది విద్యార్థులు టాప్ 100లో ర్యాంకులు సాధించారనీ, 54 మంది విద్యార్థులు టాప్ 1000 ర్యాంకులు సాధించారన్నారు. అంతేకాకుండా ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర టాపర్లుగా 4 గురు విద్యార్థులు టాప్ పొజిషన్లలో నిలిచారన్నారు. 21 మంది విద్యార్థులు 700 ప్లస్ కి పైగా స్కోర్ చేశారనీ, ఇదంతా నీటి యూజీలో అన్ అకాడమీ అసాధారణ విజయాలకు ఒక ఉదాహరణ మాత్రమేనన్నారు. అన్ అకాడమీ అద్భుతమైన మరియు సమగ్రమైన లెర్నింగ్ కార్యక్రమాలను అభ్యాసకులకు అందిస్తుందనీ చెప్పారు.

సెబి వద్ద డీఆర్‌హెచ్‌పి సమర్పించిన ఏఎస్‌కే ఆటోమోటివ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఏఎస్‌కే ఆటోమోటివ్ లిమిటెడ్ ('ది కంపెనీ') భారతదేశంలో ద్విచక్ర వాహనాల కోసం బ్రేక్-షూ మరియు అధునాతన బ్రేకింగ్ సిస్టమ్‌ల యొక్క అతిపెద్ద తయారీదారు, మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వద్ద తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ ను దాఖలు చేసింది. తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో ముఖ విలువ రూ. 2 కలిగిన 29,571,390 ఈక్విటీ షేర్ల వరకు 'ఆఫర్ ఫర్ సేల్' గా అందుబాటులో ఉంచనున్నారు. మొత్తం 'ఆఫర్ ఫర్ సేల్'లో ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హెూల్డర్ లకు చెందిన కులదీప్ సింగ్ రాథీ కి చెందిన 20,699,973 ఈక్విటీ షేర్లు మరియు విజయ్ రాథీ కి చెందిన 8,871,417 వరకు ఈక్విటీ షేర్లు ఉన్నాయి. జేయం ఫైనాన్షియల్ లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ మరియు ఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లుగా ఉన్నాయి.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని బైలుపూడి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు జివి మూర్తి గుమ్మడి సంతోష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం కూలీలకు శనివారం మజ్జిగ బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈసందర్బంగా మూర్తి మాట్లా డుతూ పార్టీ అధ్యక్షులు పవనన్ కళ్యాణ్ ప్రస్తుతం జరుగుతున్న వారాహియాత్ర కోసం ప్రజలకు తెలియపరిచి రాబోయే రోజుల్లో అయనమ ముఖ్యమంత్రి చేయడం కోసం, జనసేన పార్టీకి అవకాశం ఇవ్వవలసిందిగా కోరమన్నారు ఉపాధికూలీల దాహార్తిని తీర్చడానికి మండుటెండను లెక్కచేయకుండా పని ప్రదేశానికి వెళ్లి ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు ఈకార్యక్రమంలో మజ్జి కృష్ణ వెంకటరమణ అప్పారావు విజయ్ సింహాచలం నాయుడు శ్రీను రాజు నజీర్ సాయికుమార్ జనసైనికులు పాల్గొన్నారు.

డుంబ్రిగూడలో భారీ వర్షం

విశాలాంధ్ర - డుంబ్రిగూడ : డుంబ్రిగూడ మండలంలోని శనివారం భారీ వర్షం కురిసింది. ఇటీవల కాలం నుండి భానుడి భగభగ తో విలవిల లాడుతున్న మండల ప్రజలు శనివారం కురిసిన భారీ వర్షంతో ముఖ్యంగా వృద్ధులు చిన్నారులు ఊపిరి పీల్చుకున్నారు.

బాలికల వసతిగృహాన్ని ప్రారంభించిన కలెక్టర్ రవి పటాన్ శెట్టి

విశాలాంధ్ర - కశింకోట : స్తానిక సమగ్ర సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్ లో మరామత్తుల అనంతరం జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం కలెక్టర్ పర్యటనలో హాస్టల్ పూర్తిగా శిథిలా వస్తు గా ఉండడంతో కలెక్టర్ తక్షణమే స్పందించి లారెన్స్ కంపెనీ ద్వారా శిథిలావస్థలో ఉన్న హాస్టల్లో సిఆర్‌ఎస్ నిధులతో 55 లక్షలతో హాస్టల్ మరమ్మత్తులు మాత్రం చేపట్టారు. లారెన్స్ కంపెనీ వారు వేసవి సెలవుల్లో హాస్టల్ కొత్త భవనం ఎటువంటి ఇబ్బందులు లేకుండా డైనింగ్ హాల్ బాత్రూమ్స్ పైప్ లైన్ అన్ని సదుపాయాలు కలిగే విధంగా తయారు చేశారు. వేసవి సెలవులు పూర్తి కావడంతో శనివారం కలెక్టర్ రవి పటాన్ శెట్టి మరల హాస్టల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే తెలుసుకున్నారు. ఎటువంటి సమస్య లేకుండా కొత్త హాస్టల్ లాగా లారెన్స్ కంపెనీ వాళ్ళు తయారు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో లారెన్స్ కంపెనీ సి ఆర్‌ఎస్ ఫండ్స్ చైర్మన్ సౌమ్య, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ నర్సింగరావు, చైర్మెన్ సత్యనారాయణ, హెచ్ ఆర్ రామకృష్ణ, తాసిల్దార్ జి సత్యనారాయణ, సోషల్ వెల్ఫేర్ డిడి అజయ్ బాబు, హాస్టల్ వార్డెన్ నిర్మల పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పరవాడ : జాతీయ రహదారి తాడి మూడు మదాల వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు పరవాడ సీఐ వి.ఈశ్వరరావు తెలిపారు. ఆయన వివరాల మేరకు రాత్రి 2.30 గంటల సమయంలో రోడ్డు దాటుతున్న 50ఏళ్లున్న వ్యక్తిని అటుగా వెళుతున్న బస్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలం వద్దే మృతిచెందాడు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసారు. సంబంధితులు ఎవరైనా ఉంటే 9440 796038 నెంబర్‌ను సంప్రదించాలని సీఐ కోరారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - పాయకరావుపేట : ప్రముఖ పారిశ్రామిక వేత్త బోడే రామచంద్ర యాదవ్ పుట్టినరోజు పురస్కరించుకొని సాయి అన్నపూర్ణ సేవా సంస్థ వృద్ధాశ్రమంలో అనకాపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడు కొర్ని నాని యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుండల గోవిందు, మఠం శ్రీనివాస్, పట్నాల సంతోష్, పల్లా తాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఐ సత్యనారాయణకి ఉత్తమ అధికారి అవార్డు

విశాలాంధ్ర - మాడుగుల : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జి. మాడుగుల సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎ. సత్యనారాయణకు ఉత్తమ పోలీసు ఇన్స్పెక్టర్‌గా రివార్డు లభించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హ శుక్రవారం ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు. ఎన్ డి పిఎస్, శాంతి భద్రతలు కేసులు, కమ్యూనిటీ పోలీసింగ్ లో సత్యనారాయణ సేవలు ప్రశంసనీయమంటూ ఈ అవార్డు అందజేశారు.

పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆకస్మిక పర్యటన

విశాలాంధ్ర - చింతూరు : ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని ఎర్రంపేట గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల విద్యా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగనన్న విద్యా కానుక కిట్లను, బూట్లను, పుస్తకాలను విద్యార్థులకు పంచిపెట్టారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనులలో భాగంగా పాఠశాల పై అంతస్తులో నిర్మిస్తున్న తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదులను త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని ఐటిడిఏ ఇంజనీర్లను ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనేరో ,ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఏపీవో సుజాత, ఎమ్మార్వో కారం సుబ్బారావు, ఎండిఓ చిట్టి తోటి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారులు.. మా సమస్య పరిష్కరించరు!

విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ అయినా ఏఎల్ పురం గ్రామంలో ఇంటి నిర్మాణం చేసుకునేందుకు మట్టి పనులు చేసేందుకు అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని నంబారే నాగేశ్వరావు అనే వ్యక్తి గత నెల రోజులు నుండి విద్యుత్ అధికారులు చుట్టూ కాళ్లు అడిగేలా తిరుగుతున్న స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇంటి స్థలంలో మట్టి పనులు చేసేందుకు మట్టిని ట్రాక్టర్లతో తరలించేందుకు విద్యుత్ వైర్లు చేతికందే వీధిలో అడ్డుగా ఉండడంతో ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తాయోనని భయోగాలను గురై విద్యుత్ అధికారులకు తెలిపి నెల రోజులు గడుస్తున్న నేటికీ ఆ సమస్య పరిష్కరించలేదని వాపోయారు ప్రతిరోజు వచ్చి విద్యుత్ వైర్లు చూసి విద్యుత్ శాఖ అధికారులు వెళ్లిపోతున్నారు తప్పితే విద్యుత్ వైరు ర్లు మాత్రం మార్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తన ఇంటి నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయాలని ఆయన కోరారు లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తానని ఈ సందర్భంగా బాధ్యతలు నాగేశ్వరరావు తెలియజేశారు.

గోపాలపట్నం ఆవలో పూడికలు తీయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని గోపాల పట్నం సమీపంలో ఆవలో పూడికలు తీయిం చాలని ఆవ ఆయకట్టు రైతులు కోరుతున్నారు. సుమారు 640 ఎకరాలు ఉన్న ఆవ పాయక్రావుపేట, నక్కపల్లి మండలాల్లోని పంట భూములకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. కాలక్రమీణా సుమారు 300ఎకరాల వరకు ఆవ ఆక్రమణకు గురైనట్లు తెలిపారు. అయితే గత 8ఏళ్లుగా ఆవలో పూడికలు తీసేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీని కారణంగా వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన వర్షం నీరు ఆవ లోతు లేక ఎక్కువ నీరు నిల్వ లేకుండా వృధాగా సముద్రం పాలవుతుందని రైతులు తెలిపారు. ఆవలో పూడికలు తీస్తే వర్షం నీరు నిల్వ ఉంటుందని తెలిపారు. పంట భూములకు అవసరమైనపుడు ఉపయోగించుకునేందుకు వీలు ఉంటుందని తెలిపారు. ఈవిషయమై ఇరిగేషన్ ఎఈ లోకేష్‌ను వివరణ కోరగా గత 8ఏళ్లుగా ఆవలో పూడికలు తీయలేదన్నారు. దీని కారణంగా వర్షం నీరు ఎక్కువుగా నిల్వ ఉండేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇటీవల ఆవలో మట్టి తీసుకొని పంట భూముల్లో వేసుకునేందుకు ఇరిగేషన్ ఈఈ వద్ద ఒకరు అనుమతులు తీసుకున్నారని తెలిపారు. నిధులు వృధా కాకుండా ఈ విధంగానైనా పూడిక తీసినట్లే అవుతుందని భావించామని తెలిపారు. పనులు జరుగుతుండగా ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పనులు ఆపాల్సి వచ్చిందని తెలిపారు.

పారుశుద్ధి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు : టీఎన్‌టీయూసీ

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : జీవీఎంసీ 79, 85 వ వార్డుల పారిశుద్ధ కార్మికులు, క్లాప్ వాహన డ్రైవర్లు అగనంపూడి సెంటర్లో తమ న్యాయమైన హక్కులు పరిష్కారానికై జూన్ 19వ తేదీన జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వాదిక సమ్మె మద్దతుగా మానవహారంని శనివారం నిర్వహించారు. అనంతరం సమ్మెకు సంబంధించిన డిమాండ్స్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ వారి సమ్మె సంపూర్ణ మద్దతుని ప్రకటించారు. విశాఖ నగర పరిశుభ్రతకు నివాస ప్రాంత ప్రజలు కు దోమల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండ టానికి పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎనలెనివి నగర విస్తరణ నివాస ప్రాంతాలు పెరిగి దానికి తగ్గ కార్మికులు లేకుండా తక్కువల మందితోనే పనిచేయడం వల్ల పని భారం మిగిలిన కార్మికుల మీద పడుతున్నదని అన్నారు. జి 20 సదస్సుకు సుమారు 160 కోట్లు ఖర్చు పెట్టారు అదే పని వీరికి అప్పచెప్పి ప్రోత్సాహంగా బహుమతులు ఇస్తే ఎంతో బాగుండేది ఓకే పని చేస్తున్నా ఎస్ ఎఫ్ డ్రైవర్లకు, క్రాప్ వాహన డ్రైవర్లకు వేతనం సుమారు7 వేల రూపాయలు వ్యత్యాసం గా ఇవ్వడం అన్యాయమని, మరణం వల్ల అనారోగ్యం వల్ల ఖాళీ అయినా 482 పోస్టులను, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో 200 పోస్టులు వారసులకు ఇవ్వాలని బలిరెడ్డి డిమాండ్ చేశారు ఈ సమ్మె వలన నగర ప్రజలు ఇబ్బందులు గురికాకుండా స్థానిక ప్రజా ప్రతినిధులు జీవీఎంసీ అధికారులు పై ఒత్తిడి తెచ్చి చర్చలు జరిపించి వారికి న్యాయం చేయాలని బలిరెడ్డి డిమాండ్ చేశారు. అగనంపూడి ఏరియా జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయ కులు నడిపల్లి రాజు సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ ప్రతినిధులు చిత్త నాగమణి మంగవేణి లక్ష్మి సత్యవతి ఈశ్వరమ్మ బంగారమ్మ రమణమ్మ కనకరాజు ఈశ్వరరావు రమేష్ గాంధీ క్లాపు వాహన డ్రైవర్స్ అప్పారావు నర్సింగరావు సత్య నారాయణ దేవుడు బాబు కిరణ్ కుమార్ మహేష్ బాబు కనకరాజు నాగ రాజు, పారిశుద్ధి కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డుకిరువైపులా తుప్పలు తొలగింపు

విశాలాంధ్ర - రాంబిల్లి : మండలంలో కృష్ణంపాలెం నుంచి సంతపాలెం ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను ఎస్ఐ దీనబంధు ఆధ్వర్యంలో శుక్రవారం జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల మధ్య రోడ్డులో ఎక్కువగా మలుపులు ఉన్నాయని, తుప్పలు ఏపుగా పెరగడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశముండటంతో వాటిని తొలగిస్తున్నట్లు చెప్పారు.

విద్యతోనే గిరిజనుల జీవితాల్లో గణనీయమైన మార్పులు

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : విద్యతోనే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, మరి ముఖ్యంగా గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కాఫీ హౌస్ లో జగనన్న ఆణిముత్యాలు పేరుతో 2023 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల సత్కార సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యతోనే గిరిజన ప్రాంతం రూపు రేఖలు మారతాయిని అన్నారు. వ్యవస్థలో మార్పుకు విద్య దోహద పడుతుందని అన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే తలిదండ్రులకు గౌరవం పెరుగుతుందని చెప్పారు తన చెల్లి పదవ తరగతిలో హర్యానా రాష్ట్రంలో రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు సాధిస్తే పత్రికలు మీడియా ఇంటికి వచ్చాయని తన తలిదండ్రులకు గౌరవం పెరిగిందని ఆ విషయాలు గుర్తు చేసుకున్నారు. గిరిజన ప్రాంతం నుండి తక్కువ శాతం మంది బయటకు వెళుతున్నారని అన్నారు. చదువు మీద దృష్టి పెట్టాలని, తరువాతనే తలిదండ్రులు వివాహం గురించి ఆలోచన చేయాలన్నారు. విశిష్ట అతిథి అరకు ఎంపీ గొడ్డేటి మాధవి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. గతంలో పాఠశాలలు ఎలా ఉండేవి. నాడు నేడులో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సభాధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తోందన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మన బడి నాడు నేడులో పూర్తి స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలు మెరుగు పడ్డాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మండలంలో రెండు జూనియర్ కళాశాలలు నెలకొల్పడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఆంగ్ల భాషా విద్యా విధానాన్ని అవులు చేస్తున్నారని పేర్కొన్నారు. అరకు శాసన సభ్యులు చిట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలో చదువుకుని 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను జగనన్న ఆణిముత్యాల పేరిట సత్కరించడం గొప్ప విషయ మన్నారు. విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. ఏజెన్సీలో ఉపాధ్యాయులు అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. ఐటిడిఏ పి.ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ చదువుతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని చెప్పారు. ఒరిస్సా ఐటిడిఏ పరిధిలో జన్మించిన మేడం ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత స్థానాన్ని అధిరోహించారని రాష్ట్ర పతిని గిరిజన యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ట్రైకార్ చైర్మన్ శతక మల్లిబాబు తదితరులు ప్రసంగించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

విద్యా సంవత్సరంలో జిల్లా స్థాయిలో వివిధ యాజమాన్యాల పాఠశాలలు కళాశాలలో చదువుకుని పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణి ముత్యాల పేరిట ఘనంగా అవార్డులు, నగదు పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు. 5 మంది విద్యార్థులకు ప్రధమ బహుమతి కింద ఒక్కొక్కరికి రూ.50 వేలు, నలుగురు విద్యార్థులకు ద్వితీయ బహుమతి కింద ఒక్కరికి రూ.40 వేలు చొప్పున, ద్వితీయ బహుమతి కింద ఒక్కరి రూ.30 వేల చొప్పున నలుగురి నగదు బహుమతిని ప్రతిభా ధృవ పత్రాలు, మెడల్స్ తో సత్కరించారు. ఇంటర్మీడియట్ విదాయర్దులకు ఒక్కరికి రూ.50 వేల చొప్పున 12 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులను, ప్రతిభా ధృవ పత్రాలను, మెడల్స్ ను అందించి సత్కరించారు. విద్యార్థులతో పాటు, విద్యార్థుల తలిదండ్రులను ఘనంగా సత్కరించారు.

జగనన్న ఆణిముత్యాల విద్యార్థులకు ఓ వరం...

జిల్లా కలెక్టర్ మల్లికార్జున

జిల్లాలో రూ.14,05,000

ప్రోత్సాహకాలు విద్యార్థులకు అందజేత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యార్థులకు మంచి వరం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం ఉదయం గవర్నమెంట్ క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి "జగనన్న ఆణిముత్యాల" అభినందన కార్యక్రమంలో ఆయన ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షత వహించి నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో విద్యార్థుల్లో పోటీతత్వం అలవడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎన్నో విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టిందని, రానున్న ఐదారేళ్లలో కేరళ రాష్ట్రం లా మన రాష్ట్రంలో కూడా అధిక శాతం విద్యావంతులు ఉంటారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన, అమ్మఒడి, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం బోధన, నాడు-నేడు పథకాల వల్ల ఎంతోమంది విద్యార్థులు లబ్ధి పొందారని తెలిపారు. లీడ్ ప్రోగ్రాం ప్రారంభించి, అధికారులు అందరి కృషితో మన జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమములో పదవ తరగతి, ఇంటర్మీడియేట్ లో ప్రతీ గ్రూప్ లోను ప్రధమ స్థానం పొందిన విద్యార్థులకు నగదు బహుమతి గా ఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయించారని, దీనిలో భాగం గా మన విశాఖపట్నం జిల్లాలో గల పాఠశాలల నుండి 102 మంది విద్యార్థులకు రూ.3,06,000./- ప్రధమ బహుమతిగాను, 99 మందికి రూ. 1,98,000/- ద్వితీయ బహుమతిగాను, 108 మందికి రూ.1,08,000/- తృతీయ బహుమతిగాను అందజేయడ మైనదని తెలిపారు. అలాగే ప్రతీ నియోజకవర్గం నుండి ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతి పొందిన పాఠశాల విద్యార్థులకు 15,000/-, 10,000/-, 5,000/- చొప్పున మరియు కళాశాల విద్యార్థులకు 15,000/- చొప్పున మొత్తం 8,05,000/- రూపాయలు, జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులకు 50,000/-, 30,000/-, 15,000/- చొప్పున మరియు కళాశాల విద్యార్థులకు 50,000/- చొప్పున నగదు బహుమతి ని ఇవ్వడమైనదని తెలిపారు.మన జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి 7 గురు విద్యార్థులు ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని చంద్రకళ మాట్లాడుతూ 2022 -23 లో 83% ఉత్తీర్ణత సాధించామని, రాష్ట్రంలో మూడో స్థానంలో మన జిల్లా ఉందని తెలిపారు. జిల్లా లో మొత్తం 39 మంది పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసా పత్రం తో బాటు మెడల్ కూడా బహుకరించడమైనదని తెలిపారు . మన జిల్లా నుండి రాష్ట్ర స్థాయి లో పాల్గొను 07 విద్యార్థులకు 1,00,000/-, 50,000/-, 30,000/- చొప్పున నగదు బహుమతిని ఈ నెల 20వ తేదీ న విజయవాడలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందచేయబడునని తెలియజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆణిముత్యాలు పేరిట సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె. సుభద్ర, విశాఖనగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, డీసీబీ చైర్ పర్సన్ పల్లా చిన తల్లి, క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ జాన్ వెస్లీ, బాలల హక్కు కమిషన్ మెంబర్ గోండు సీతారాం, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ , కనకమహాలక్ష్మి టెంపుల్ చైర్పర్సన్ కొల్లి సింహాచలం,విద్యార్థిని, విద్యార్థులు , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

విశాలాంధ్ర - హుకుంపేట : ఆటో బోల్తా పడిన ప్రమా దంలో ఇద్దరు పోలీసులతో పాటు మరి కొందరికి గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనిని సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం హుకుంపేట వారపు సంతకు బాకూరు నుంచి వస్తున్న ఆటో బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో రామచంద్రపురం మలుపు వద్ద బోల్తా కొట్టి గోతులో వడింది. ఈ ప్రమాదంలో హుకుంపేట పోలీస్ స్టేషన్కు సంబంధించిన హెూంగార్డ్ రాముకు కాలు విరిగిపోగా, హెడ్ కానిస్టేబుల్ జలంధరకు గాయా లైయ్యాయి. దీనిని గమనించిన తోటి ప్రయాణికులు 108కు సమాచారం అందించి క్షతగాత్రులను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆటో ప్రయానించే మరి కొంద రికి స్వల్ప గాయాలయ్యాయని తోటి ప్రయాణికులు తెలిపారు. ఈ విషయంపై స్థానిక ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర - హుకుంపేట : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత పొందవచ్చని జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం అన్నారు. మండలంలోని కొట్నాపల్లి పంచాయితీ మాసాడ గ్రామంలో ఆయన సందర్శించారు. గ్రామంలో నూతనంగా శివాలయం నిర్మించేందుకు ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆధ్యత్మిక జీవితంతో మానశిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించటంతో పాటు గ్రామల్లో దేవాలయలు నిర్మణాలకు రూ.10లక్షలు నిధులు మంజూరు చేసి దేవలయల నిర్మణాలకు ప్రాదాన్యత ఇస్తుందన్నారు.

జియో టవర్ ఏర్పాటుతో తీరిన సెల్ సంకేతాల సమస్య.

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని ఎర్రబొమ్మల పంచాయితీ ఎర్రబంద గ్రామం లో 200 అడుగుల జియో టవర్ ఏర్పాటుతో మన ప్రాంత ప్రజల సెల్ సంకేతాల సమస్యలు తీరాయని ఆ పంచాయతీ సర్పంచ్ లోతా పండయ్య, ఎంపీటీసీ సభ్యుడు ఎస్ సత్తిబాబు లు అన్నారు. గ్రామ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఈ సెల్ టవర్ ను శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాంతాన్ని పెట్టి పీడిస్తున్న రహదారి, సెల్ సంకేతాల సమస్యలలో జియో టవర్ నిర్మాణం, ప్రారంభోత్సవ కార్యక్రమంతో సెల్ సంకేతాల సమస్య పరిష్కారం అయిందన్నారు. పెద్దగెడ్డ నుండి పెద్దూరు కూడలి వరకు రహదారి సమస్య పరిష్కారం కావలసి ఉందన్నారు జియో సెల్ టవర్ ప్రారంభోత్సవంతో నెట్వర్క్ సమస్య పరిష్కారం అయినందుకు జియో నెట్వర్క్ అధినేత అంబానీ తోపాటు ఈ జియో టవర్ ఏర్పాటుకు పురుష చేసిన సంబంధిత అధికారులు అందరికీ ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే చొరవతో తాగునీరు ఏర్పాటు

విశాలాంధ్ర - జిమాదుగుల : అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీ ఎర్రగుప్ప గ్రామంలో గౌరవ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షు రాలు గౌరవ పాడేరు శాసనసభ్యురాలు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక సోర్వతో జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీ ఎర్రగుప్ప గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు 2.50 లక్షల రూపాయల వ్యయామంతో తాగునిరు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర కొళాయి ప్రారంభించి ప్రజలందరు మంచినీటిని అందుబా టులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డుమెంబర్ వండలం చంద్రమ్మ సచివాలయం కన్వీనర్లు వండలం రమణబాబు గబ్బాడి పండు దొర సింగర్బ కన్వీనర్ వండ్లబు సూర్యప్రకాష్ నాయుడు గృహసారధి బెడర బంగారాజు సీనియర్ నాయకులు ఉలంగి కరివడల్ కోరాబు కొండబాబు వండలం అబ్బాయిదొం పాల్గున్నారు.

జగనన్న సురక్ష పథకంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల ఎంపీడీవో అడపలవరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్న "జగనన్న సురక్ష" పథకం గూర్చి ఆనందపురం మండలం పరిదిలో వున్న 18 సచివాలయాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించి తగు సూచనలు సలహాలు చేసారు ఈ శిక్షణ కార్యక్రమం లో వాలంటీర్లు తమ పరిదిలో ఉన్న అన్నీ కుటుంబాలను సందర్శించి కుటుంబం లో సంప్రదించి వారి యొక్క సమస్యలు సేకరించి సచివాలయం కు అందచేయవలెను. సదరు సమస్యలను శాఖల వారీగా అందచేసి సంబంధిత సమస్య పరిష్కరించే దిశ గా చేస్తూ మండల స్థాయీ అధికారులు క్యాంప్ తేదీ వచ్చేనరికి సదరు సమస్యలు పరిష్కరించి సంబదిత కుటుంబాలకు అందచేయవలెను తెలిపారు. ఈ సమావేశం లో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడవ లవరాజు, ఇంచార్జ్ ఈవో పిఆర్డి కరుణాకర్ రావు, కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, పాల్గొన్నారు.

'ఛలో విజయవాడ'ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర చీడికాడ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20న నిర్వహించు ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు దుక్క ఈశ్వరరావు కోరారు స్థానిక రామాలయం వద్ద కార్మికులతో కలిసి శనివారం కరపత్రాలు విడుదల చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాళికంగా నెలకున్న భవనకార్మికుల సమస్యలు సాస్వితంగా పరిష్కారించాలన్నారు ఏళ్ళు తరబడి ప్రభుత్వానికి కార్మికుల సమస్యలు విన్నవించుకుంటున్న పెడచెవినపెట్టడం బాధాకరమన్నారు భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డులో పెండింగ్ లో ఉన్న క్లైములు వెంటనే పరిష్కరించాలని కోరారు సంక్షేమబోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్ రఘువరపు సోమరాజు దేముడు తోట పోతురాజు ముత్యాలు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంత సమస్యలు మంత్రి దృష్టికి

విశాలాంధ్ర - అనంతగిరి : గిరిజన ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లినట్లుగా వైకాపా సీనియర్ నాయకులు రేగబోయిన స్వామి తెలిపారు విజయ నగరంలో మంత్రిని కలిసి అనంతరం మండలంలో మారుమూల గ్రామాల్లో సమస్యలు వివరించినట్లు చెప్పారు అలాగే పార్టీ పరిస్థితుల పైన వివరించినట్లు తెలిపిన ఆయన సమస్యలు పై ఇచ్చిన వినతులను పరిశీలించిన మంత్రి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు అదేవిధంగా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని అప్పుడే సుస్థిర స్థానం ఉంటుందని సూచించారని పేర్కొన్నారు.

యస్.రాయవరం తహసీల్దార్‌గా విజయ్ కుమార్

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండల తహసీల్దార్ గా బి. విజయ్ కుమార్ భాధ్యతలు స్వీకరించారు. ఇదే స్థానంలో పనిచేసిన శ్రీనివాసరావు కొద్ది నెలల క్రితం సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఇటీవల బదిలీలు సమయంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సూపరింటెండెంట్ గా పని చేస్తున్న బి. విజయ్ కుమార్ కు పదోన్నతి కల్పించి యస్. రాయవరం తహసీల్దార్ గా నియమించారు. దీంతో శనివారం ఆయన భాధ్యతలు తీసుకుని సిబ్బందిని. పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్, సీనియర్ అసిస్టెంట్ నారాయణ రావు, ఆర్ఐలు వినయ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - యస్. రాయవరం : వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమంను పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూ రావు చేతులు మీదుగా ప్రారంభించారు. శనివారం మండలంలో కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు రైతులు వివిధ రకాల వరి విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల కల్పనకు డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపిపి కోన లోవ లక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, రామచంద్రరాజు పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమలు ఏర్పాటుపై యువతలో అవగాహన

విశాలాంధ్ర - దేవీపట్నం : యువతలో స్వయం ఉపాధిని పెంపోందింప చేసేందుకు చిన్న పరిశ్రమలు ఏర్పాటుపై ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జెనరేషన్ ప్రోగ్రామ్ కింద అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 19న సోమవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం (వెలుగు)ఆవరణలో అర్హులైన యువతీ యువకులకు ఎంపిపి కుంజం మురళీ జెడ్పిటీసీ శీరసం సత్యవేణిల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అర్హులైన అభ్యర్డులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఓ ప్రకటనలో కోరారు.

పెంచిన విద్యుత్ బిల్లులు తక్షణమే తగ్గించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులు తక్షణమే తగ్గించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక 4 రోడ్ల జంక్షన్ లో వినూత్న నిరసన చెప్పట్టారు, లంతార్లతో ప్రదర్శన చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన విద్యుత్ తగ్గించకుంటే రాష్ట్ర ప్రజలు అందరు మరలా దీపం బుడ్లు, లంతర్లు తో గడిపిన కాలానికి రాష్ట్రం తిరోగమనం అవుతుంది అని విమర్శించారు, ట్రూ అప్ ఛార్జిల పేరుతో, రకరకాల పన్నుల పేరుతో వినియోగించిన విద్యుత్ యూనిట్లకి 3 రేట్లు అదనంగా బిల్లు రావడం చూస్తుంటే కరెంటు బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టే పరిస్థితి, జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో అలాగే ప్రమాణ స్వీకారం మహోత్సవ సమయం లో కూడా విద్యుత్ చార్జీలు పూర్తిగా తగ్గించేస్తాను అని మాట ఇచ్చి ఎప్పుడు మడమ తేప్పారు అని అన్నారు, పేదల ప్రభుత్వం అని చెప్పుకునే జగన్ రెడ్డి అదే పేదల పై విద్యుత్ బిల్లుల పేరుతో డాడీ చేస్తున్నారు అని ఇది అసలైన పెత్తందారి ప్రభుత్వం అని అన్నారు. బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందిస్తున్న అని చెప్తున్నా జగన్ అంత కంటే ఎక్కువ ప్రజలను దోపిడీ చేస్తున్నారు అని అన్నారు, అప్రకటిత కరెంటు కొత్తలుతో కూడా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని మండి పడ్డారు, భవిష్యత్తు లో మరింత ఎక్కువ కరెంటు చార్జీలు పెంచే యోచనలో ఈ ప్రభుత్వం ఉంది అని అ ప్రక్రియ విరమించుకోకుంటే ప్రతి ఇంటి ఇంటికి ఈ ఉద్యమాన్ని తీసుకెళ్లి ప్రజా క్షేత్రంలో వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగడతాం అని అన్నారుఈ కార్యక్రమం లో శ్రీ రాందాస్ గోవింద్, దూలం గోపి, తాడి రామకృష్ణ, మళ్ల శ్రీను, బర్నికాన రాము, గంగుపాం జగదీష్, వీర మహిళా సీత, కాంద్రేగుల ప్రసాద్, కోన దుర్గ, కోన అప్పారావ్, తదితరులు పాల్గొన్నారు.

వేసవి తాపానికి తాటి ముంజలు : ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర - చింతపల్లి : వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు తాటి ముంజలు ఎంతగానో దోహదపడతాయని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మన్య ప్రాంతంలో మునుపెన్నడు లేనివిధంగా ఎండలు మండుతుండడమే గాక, వడ గాల్పులు వీస్తున్న ప్రస్తుత తరుణంలో మరికొన్ని రోజులపాటు నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కారణంగా మైదాన ప్రాంతాలకు దీటుగా మన్య ప్రాంతంలో మండుతున్న ఎండలు, వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు వారపు సంతలలో లభించే తాటి ముంజలను మన్య ప్రాంతవాసులు విరివిగా కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక ఎంపీపీ మరో అడుగు ముందుకేసి మైదాన ప్రాంతానికి వెళ్లిన సమయంలో అక్కడి ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ఏకంగా తాటి ముంజలు కలిగిన తాటికాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునుపెన్నడూ మన్య ప్రాంతంలో కనీ వినీ ఎరుగని రీతిలో కాస్తున్న ఎండలతో మన్య ప్రాంత ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నరన్నారు.వేసవి తాపం, ఉక్క పోతలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు కొబ్బరి బోండాలు, తాటి ముంజలు, బార్లీ, తదితర పానీయాలతో సేద తీరాలని ఆమె పిలుపునిచ్చారు. ఎండలో ఎక్కువగా తిరగడం వలన వడ దెబ్బలకు గురయ్యే ప్రమాదం ఉన్న కారణంగా ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

దివ్యాంగులకు ఉపకరణముల పంపిణీ

విశాలాంధ్ర - పద్మనాభం : శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్, గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో స్మృతి వనము, బర్లపేట గ్రామము, పద్మనాభం మండలం లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి జె.మాధవి ముందుగా సమరయోధులు , తామ్ర పత్ర గ్రహీతలు రూపాకుల సుబ్రమణ్యం , విశాలాక్షి కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ న్యాయవాది , భీమిలి బార్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ఎన్. జనార్దన్ రావు సభాధ్యక్షుడిగా వ్యవహరించారు. ముఖ్య అతిథి ముందుగా దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నాయని అన్నారు. పెన్షన్లు , బ్యాంకు రుణాలు, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. విశిష్ట అతిథి : శ్రీశ్రీశ్రీ స్వామి సాయి దత్త లోకేశ్వరానంద మహారాజ్ ప్రసంగిస్తూ సమాజంలో దివ్యాంగులకు మనోధైర్యం కల్పించాలని స్వయం ప్రతిపత్తితో ఎదిగేలాగా కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొనటం ఆనందదా యకం అని అన్నారు. స్వామీజీ మరియు దివ్యాంగుల సమక్షంలో సామాజిక సేవకులు, జాతీయ అవార్డు గ్రహీత శ్రీ రూపాకుల రవికుమార్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి అతిథుల సమక్షంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా 72 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయములు,వీల్ చైర్లు , క్లచ్చెస్ మొదలగునవి పంపిణీ చేశారు.

తెదేపా నాయకులు, సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారు



విశాలాంధ్ర - హుకుంపేట : నేటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెదేపా నాయకులు, సానుభూతి పరులతో పాటు పలువురి ఓట్లు తొలగిస్తూ న్నారని ఎస్టీ ఎస్సీ కమీషన్ మాజీ సభ్యుడు సివ్వేరి అబ్రహం పేర్కొన్నా రు. శనివారం స్థానిక తెదేపా కార్యక ర్త ఇంటి వద్ద నాయకులు, కార్యక ర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఓట్లు ఉన్నాయా లేదో యాప్లో తెలుసుకో వాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడి వైకాపా ప్రభుత్వం ఓటమి భయంతో తెదేపా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు ఓట్లు తోలిస్తు న్నారని తెలిపారు. ప్రతి నాయకులు తమ ఓటు ఉందో లేదో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకొని వెంటనే ఫారం 6 ద్వారా మళ్లి నమోదు చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో వార్డు స్థాయిలో ప్రతి గడపకు నాయకులు వెళ్లి ప్రజల ఓట్లు ఉన్నాయ లేదా తెలుసుకొని లేకపోతే వెంటనే నమోదు చేయిం చాలని అదేశించారు. అధికార పార్టీ నాయకులు, వారి అనుకూలంగా ఉండే వారి ఓట్లు తొలిగింపు కావట్లేదని తెదేపా పార్టీ నాయకులు,సాను భూతి - పరులు, వైకాపా ప్రభుత్వా నికి వ్యతిరేఖ పరుల ఓట్లు గల్లంత వుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కామేశ్వరరావు, కృష్ణ,అప్పలస్వా మి,త్రినాథరావు పాల్గొన్నారు.

వైసీపీ కన్వీనర్ సిరగం రాంనాయుడు పెద్ద కర్మకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండల పరిధిలోని పెద్ద బిడ్డ పంచాయతీ కన్వీనర్ రాంనాయుడు పెద్దకర్మ కార్యక్రమానికి అనంతగిరి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు శ్రీ శెట్టి ఆనంద్ గారు 5000 రూపాయల ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అదే విధంగా జె డ్పిటిసి గంగరాజు వేయి రూపాయల ఆర్థిక సాయం అందించారు. వైఎస్ఆర్సిపి పార్టీలో ఎంత చురుగ్గా ఉంటూ అకాల మరణం చెందిన శరీరం రామనాయుడు కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటామని పార్టీ అధ్యక్షులు శెట్టి ఆనంద్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు ఆయన మరణం వారి కుటుంబంతో పాటు పార్టీకి ఎనలేని లోటు అని వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దుర్యాసత్యనారాయణ ఎగువ శోభ సర్పంచ్ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో సీపీఐ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - కూనవరం : పోలవరం నిర్వాసితులకు తక్షణం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న పోలవరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ 19 20 తేదీల్లో సిపీఐ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టనున్నట్లు మండల కార్యదర్శి గుజ్జ మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు 19న నెల్లిపాక నుంచి కూనవరం వరకు 20న కూనవరం నుంచి వీఆర్పురం మీదుగా చింతూరు వరకు బైక్ ర్యాలీ ఉంటుందని ఆయన తెలిపారు 26న పోలవరంలో జరగనున్న బహిరంగ సభకు రాష్ట్ర నాయకత్వం వస్తుందని సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా నిర్వాసితులందరికీ తక్షణమే పరిహారం అందజేయాలని పునరావసకాలనీలు తక్షణమే నిర్మించాలని ప్రధాన డిమాండ్లతో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు

ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేసే వారిని ప్రోత్సహిస్తాం

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేసే ప్రతి ఒక్కరిని గుర్తిస్తామని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. శనివారం అయిన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెూటల్స్, రెస్టారెంట్, జొమాటో, స్విగ్గి ప్రతినిధులతో నిషేధిత ప్లాస్టిక్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు ముందుగా హెూటల్, రెస్టారెంట్ యాజమాన్యాలు సహకరించాలని, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్లాస్టిక్ నిర్మూలన ఎంతో అవసరమని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని గుర్తించి సర్టిఫికెట్ తో అభినందిస్తామన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన పై అపరాధ రుసుం వసూలు చేయడమే ముఖ్యం కాదని పర్యావరణ పరిరక్షణకే ప్రాధాన్యత ఇస్తున్నామని, అందుకే ప్రతి దుకాణాలపై దాడులు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులు ప్రాజెక్ట్ డైరెక్టర్ యు సి డి వారు మహిళా సంఘాల ద్వారా సప్లై చేసేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. హెూటల్స్ అసోసియేషన్ సభ్యులందరూ సహకరించి దేశంలోనే విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా



తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హెూటల్ ప్రతినిధులు మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్లాస్టిక్ నిర్మూ లనకు మా వంతు కృషి చేస్తామని కమిషనర్ కు హామీ ఇచ్చారు.ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనప కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి సురేష్ కుమార్ వివిధ హెూటల్స్, రెస్టారెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : పట్టణంలోని కోట్ని వీధికి చెందిన వ్యక్తి వడదెబ్బతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోట్ని వీధికి చెందిన కూనిశెట్టి నాగరాజు (60) ఎప్పటిలాగే బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాగా ఎండ తీవ్రతకు తాళలేక వడదెబ్బతో సొమ్మసిల్లి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు.